


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
5
KHAMMAM
గురువారం, 25 ఏప్రిల్ 2024



ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రామసహాయం రఘురాంరెడ్డి (ఆర్‌ఆర్‌ఆర్)ని ఖరారు చేసింది. చివరి వరకు ఉత్కంఠ కలిగించిన ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక వ్యవహారం.. నామినేషన్‌కు ఒకరోజు ముందు బుధవారం రాత్రి ఒక కొలిక్కివచ్చింది. గత కొన్ని రోజులుగా అధిష్ఠానం వద్ద సాగిన ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ పంచాయతీ తొలిగిపోయింది. పలువురు ఆశావహులు టికెట్ కోసం పోటీ పడినా చివరకు రఘురాంరెడ్డి వైపే మొగ్గు చూపారు. తొలినుంచీ కాంగ్రెస్ కుటుంబం కావడం రఘురాంరెడ్డికి కలిసివచ్చింది. మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడైన రఘురాంరెడ్డి.. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్వయాన వియ్యంకుడు.



రామసహాయం రఘురాం రెడ్డి

'ఖమ్మం' తెరపై ఆర్‌ఆర్‌ఆర్

ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం

- ఉత్కంఠ పరిణామాల మధ్య దక్కిన టికెట్
- మంత్రి పొంగులేటికి స్వయాన వియ్యంకుడు
- ఇప్పటికే ఆయన తరపున రెండుసెట్ల నామినేషన్ల దాఖలు
- నేడు స్వయంగా దాఖలు చేయనున్న ఆర్‌ఆర్‌ఆర్
- ముగిసిన ఖమ్మం కాంగ్రెస్ టికెట్ పంచాయితీ

ఖమ్మం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం కాంగ్రెస్ టికెట్ తన సోదరుడు ప్రసాదరెడ్డికి కాని వియ్యంకుడు రఘుంరారెడ్డికి ఇవ్వాలని మొదటి నుంచీ మంత్రి పొంగులేటి పట్టుబడుతూ వచ్చారు. మరోవైపు ఖమ్మం టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగందర్‌లు ప్రయత్నించారు. వీరితో పాటు గ్రానైట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నేత రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌కు కూడా టికెట్ ఆశించారు. ఓ దశలో మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు పేరు ప్రచారంలోకి వచ్చింది. అయితేరఘురాంరెడ్డి వైపే సీఎం మొదటి నుంచి మొగ్గుచూపారని తెలిసింది. ఆయనది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబం కావడం, ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతో ఆయన పేరును అధిష్ఠానం ఎంపిక చేసింది. రఘురాంరెడ్డి ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయలేదు. మొదటిసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఆయన తండ్రి రామసహాయం సురేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఆయన వరంగల్ జిల్లా డోర్నకల్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, వరంగల్ ఎంపీగా నాలుగుసార్లు పనిచేశారు. వ్యాపారంలో రాణిస్తూనే తండ్రి స్ఫూర్తితో రాజకీయాల్లో రాణించాలని రఘురాంరెడ్డి పలుసార్లు టికెట్ కోసం ప్రయత్నించారు. వీరి కుటుంబం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ కుటుంబాలతో సాన్నిహిత్యం కలిగి ఉంది. రఘురాంరెడ్డి గతంలో పలుసార్లు డోర్నకల్‌తో పాటు వరంగల్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ఉమ్మడి ఏపీలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రాజ్యసభకు, ఎమ్మెల్సీ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వచ్చినా అవకాశం దక్కలేదు. కాంగ్రెస్ నుంచి గతంలో పాలకుర్తి, పాలేరు అసెంబ్లీ టికెట్ ఆశించినా లభించలేదు. 2011-13లో రఘురాంరెడ్డి హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ప్యాట్రన్‌గా బాధ్యతలు

(మిగతా 6వ పేజీలో)

ఆరో రోజు 20 నామినేషన్లు

6

నేడు రఘురాం రెడ్డి నామినేషన్

ఇంటర్‌లో 74.20 శాతం ఉత్తీర్ణత

- రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిన జిల్లా
- ఫలితాల్లో బాలికలదే పైచేయి
- ఫస్టియర్‌లో 63.84 శాతం ఉత్తీర్ణత
- యథావిధిగా సత్తా చాటిన ప్రైవేటు కళాశాలలు
- గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించిన గురుకులాలు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 64 శాతం ఉత్తీర్ణత

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేశారు. ఖమ్మం జిల్లా రాష్ట్ర స్థాయిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో నాలుగో స్థానంలో ఉండగా, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచింది. కాగా జిల్లావ్యాప్తంగా ఫలితాలు కొంత నిరాశపరిచాయనే చెప్పవచ్చు. గత రెండేళ్లుగా వచ్చిన ఫలితాలకంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉంది.

ఇంటర్‌లో ఫెయిల్.. విద్యార్థిని ఆత్మహత్య

6




ఖమ్మంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. పక్కన నామా

ముగ్గురు మంత్రులతో ఏం ఒరిగింది..?

- సాగు, తాగునీటికి జనం ఇబ్బందులు పడుతుంటే, టికెట్ కోసం పైరవీల్లో మునిగిపోయారు..
- ఆగస్టు 15లోపు సీఎం రుణమాఫీ చేస్తే, ఎమ్మెల్యే పదవిని వదులుకుంటా
- అడ్డగోలు హామీలిచ్చి సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారు
- బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

6



నిద్ర చేసేందుకు వెళ్లి..శాశ్వత నిద్రలోకి

▸ బిడ్డకు పాలిస్తూనే కన్నుమూసిన మహిళ

రఘునాథపాలెం, ఏప్రిల్ 24: మూడు నెలల పసి బిడ్డతో పుట్టింట్లో నిద్ర చేసేందుకు పుట్టింటికి వెళ్లిన మహిళా పసిబిడ్డకు పాలిస్తూనే మృతి చెందిన ఘటన బుధవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడేనికి చెందిన గార్లపాటి భవాని(25)కి ఇదే మండలంలోని వేపకుంట్లకు చెందిన వంకాయాల వినయ్‌కుమార్‌తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి తొలిసారి 2022 సెప్టెంబరు 9న ఒక పాప జన్మించగా ఆరోగ్యం సరిగా లేకపోవటంతో మూడు రోజులకే ఆ పాప కన్నుమూసింది. మళ్లీ గత ఫిబ్రవరి 12న ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రెండో పాపకు భవాని జన్మనిచ్చింది. ఈ క్రమంలో మూడో నెలలో పుట్టింట్లో నిద్ర చేయటానికి భవాని బుధవారం ఉదయం శివాయిగూడెంలోని తన తల్లిగారింటికి వెళ్లింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 2గంటల సమయంలో తన బిడ్డకు పాలిస్తూ భర్త వినయ్‌కుమార్‌కు ఫోన్ చేసి పుట్టింటి విషయాలు భర్తకు చెబుతూనే కూలీ పోయింది. ఫోన్‌లో అటువైపునుంచి ఆమె భర్త ఏం జరిగిందని అడుగుతుండగా, ఒడిలో పసిబిడ్డతో ఆమె కన్నుమూసింది. వెంటనే తల్లిదండ్రులు ఆమెను ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే భవాని మృతిచెందిందని వైద్యులు తెలిపారు. భవాని భౌతికకాయాన్ని ఆమె అత్తగారి ఊరైన వేపకుంట్లకు తరలించటంతో విషాదఛాయలు అలముకున్నాయి.

'ఖమ్మం' తెరపై ఆర్ఆర్ఆర్

(5వ పేజీ తరువాయి)

నిర్వహించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ వైస్ చైర్మన్‌గా, హైదరాబాదు రేసు క్లబ్‌లో బోర్డు సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడలో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసుస్టేషన్లకు వీరి కుటుంబం ఉచితంగా స్థలాలు ఇచ్చింది.

బయోడేటా..

పేరు : రామసహాయం రఘురాంరెడ్డి

పుట్టిన తేదీ : 1961 డిసెంబరు 19

తల్లిదండ్రులు : రామసహాయం సురేందర్‌రెడ్డి, జయమాల

జన్మస్థలం : హైదరాబాద్

స్వగ్రామం : కూసుమంచి మండలం, చేగొమ్మ

చదువు : హైదరాబదు నిజాం కళాశాలలో బీకాం, పీజీ డిప్లొమా

నివాసం: ప్రస్తుతం హైదరాబాదులో

వ్యక్తిగత జీవితం

రఘురాంరెడ్డికి ఇద్దరు కుమారులున్నారు. పెద్దకుమారుడు వినాయక్‌రెడ్డి భార్య సినీ హీరో దగ్గుపాటి వెంకటేష్ పెద్దకుమార్తె అశ్రిత, రెండు కుమారుడు అర్జున్‌రెడ్డి భార్య స్వప్నిరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె.

మొదటి నుంచి వీరిది కాంగ్రెస్ కుటుంబం.. తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యేగా నాలుగుసార్లు, వరంగల్ ఎంపీగా నాలుగుసార్లు ఎన్నికయ్యారు. రఘురాంరెడ్డి గతంలో డోర్నకల్, వరంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు.

ముగ్గురు మంత్రులతో

ఏం ఒరిగింది..?



సమావేశంలో మాట్లాడుతున్న నామా

- ▸ సాగు, తాగునీటికి జనం ఇబ్బందులు పడుతుంటే, టికెట్ కోసం పైరవీలు చేస్తున్నారు
- ▸ ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తే, ఎమ్మెల్యే పదవిని వదులుకుంటా
- ▸ నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ సర్కారుపై వ్యతిరేకత కనిపిస్తోంది
- ▸ ఖమ్మంలో ఎంపీగా నామా గెలవడం తెలంగాణ అవసరం
- ▸ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- ▸ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): కాంగ్రెస్ అధికారంలోక వస్తే ఏదో మార్పు వస్తుందామనుకున్నా కానీ జిల్లా అభివృద్ధికి ఏ మార్పు జరగలేదని ముగ్గరికి మంత్రి పదవులు మాత్రమే వచ్చాయని, ఈ మంత్రులు ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్‌నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా, లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఖమ్మంలో గులాబీ జెండా ఎగరాలని ఇందుకు ప్రతి గడపకు, ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీల మోసాన్ని వివరించాలని కోరారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపీ నామా నాగేశ్వరరావు బుదవారం నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా నగరంలోని సీక్వెల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన లోక్‌సభ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమవేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలపాలని, ఖమ్మం, కొత్తగూడెంలో మెడికల్ కాలేజీలు, సీతారామఎత్తిపోతల ప్రాజెక్టు , బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగాయని, జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ కృషి ఉందని హరీశ్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి తెలయ చెప్పాలని కోరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఆకాశంలో తిరుగుతున్నారని, వారు భూమిమీద నడవాలంటే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ పార్టీ భయంతో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు అమలు చేస్తుందని, నామాతో పాటు బీఆర్ఎస్ ఎంపీల గెలుపుతో తెలంగాణ రాష్ట్రప్రజల పక్షాన లోక్‌సభలో పోరాడతారని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలు, తాగు, సాగునీటి కష్టాలు పడుతుంటే ముగ్గురు మంత్రులు తమ బంధువులకు టికెట్ల కోసం ఢిల్లీ బెంగళూరు తిరుగుతున్నారని, బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు బంధవులకు పదవులున్నాయని విమర్శించిన వారు తమ బంధువులకు ఎలా పదవులు అడుగుతున్నారని ప్రశ్నించారు. కేరళలో ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అవినీతిపరుడని, మోదీకి ఏజెంట్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శలు చేసినా కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు.

వచ్చే ఆగస్టు 15లోపు రాష్ట్రంలో రైతుల రూ.39వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 26న హైదరాబాద్‌లో అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేయాలని, రేవంత్‌రెడ్డి చెప్పినట్టు రుణమాఫీ జరిగితే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని హరీష్‌రావు సవాల్ చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని, ప్రజా తిరుగుబాటులో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులను కూలీలను మహిళలను, నిరుద్యోగులను, విద్యార్థులను అన్ని వర్గాల వారిని మోసం చేసిందని, వారికి ప్రకటించిన ఏ పథకం అమలుచేయలేదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ప్రజలకు వివరించి ప్రచారంలో ముందుకెళ్లాలని, రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే తెలంగాణ గళం ఉంటుందని, రెండు ఎంపీలతోనే కేసీఆర్ లోక్‌సభలో అందరి ఎంపీలను ఒప్పించి తెలంగాణ తెచ్చారని, ఆనాడు ఎంపీగా ఉండి రాష్ట్ర విభజన బిల్లుకు ఓటు వేశానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో లేవన్నారు. రాష్ట్రంలో ఒక్క రాజ్యసభ స్థానం ఉన్నా, అది బీసీ నేత రవిచంద్రకు కేటాయించారని, బీసీలంతా బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపేలా చైతన్యం చూపాలన్నారు.

మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రసంగిస్తూ లోక్‌సభ ఎన్నికలు తెలంగాణ రాష్ట్రానికే కాకుండా బీఆర్ఎస్‌కు ముఖ్య ఎన్నికలని, తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ శ్రీరామరక్ష అన్నారు. ఎన్నికలకోడ్ ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీయడం తప్పా వంద రోజుల్లో ఏపథకం అమలు చేయలేదన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి పథకాలు అమలు కాని దుస్థితి ఉందని, లోక్‌సభ ఎన్నికల్లో నామా విజయం కోసం కృషి చేద్దామన్నారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రసంగిస్తూ హరీష్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించారని, తెలిపారు. లోక్‌సభలో ఏరోజు కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు రాష్ట్రం గురించి పట్టించుకోలేదని బీఆర్ఎస్ ఎంపీలు రాష్ట్రం కోసం కేంద్రంపై పోరాడి పథకాలు అమలు చేసేందుకు కృషిచేయడం జరిగిందన్నారు.

ఎమ్మెల్సీ తాతా మధుసదూన్ , మాజీమంత్రి వనమా వెంకటేశ్వరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, బానోతు మదన్‌లాల్, మెచ్చా నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తదితరులు ప్రసంగిస్తూ ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి గులాబీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండాల కృష్ణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, బొమ్మర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజు 20 నామినేషన్లు

- ▸ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామా...
- ▸ కాంగ్రెస్ పార్టీ తరపున రాయల, పోట్ల నాగేశ్వరరావు, నాగసీతారాములు..
- ▸ బీఎస్పీ నుంచి ఎర్రా కామేశ్వర్‌రావు...



టీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న నామానాగేశ్వరరావు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 24: ఖమ్మం లోక్‌సభ స్థానానికి బుధవారం 14 మంది అభ్యర్థులు 20 నామినేషన్లను దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు 3సెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్‌కు బుధవారం అందచేశారు. నగరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా ఖమ్మం వచ్చిన ఆయన రిటర్నింగ్ అధికారికి నామినేషన్ల సెట్లను అందచేశారు. ఆయనతో పాటు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండిపార్థసారధిరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్రవెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, బానోతు మదన్‌లాల్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ తదితరులున్నారు.

ఇక కాంగ్రెస్ పార్టీ తరపున కూడా బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. రాయల నాగేశ్వరరావు 2సెట్ల నామినేషన్‌ను ఆ యన మద్దతు దారులు లకావత్ సైదులు, బచ్చలికూర నాగరాజు, ఈవూరి శ్రీనివాస రెడ్డి, బి.అనూష, డి.చంద్రశేఖర్ సింగ్, డి.రాకేష్, మలీదు వెంకటేశ్వర్లు రిటర్నింగ్ అధికారికి అందచేశారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున మూడు సెట్ల నామినేషన్‌ను దాఖలు చేశారు. మరో అభ్యర్థి నాగ సీతారాములు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందచేశారు.

బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు కూడా బుధవారం తన నాల్గోసెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందచేశారు. వీరితో పాటు సకలజనుల పార్టీ తరపున పాపిట్ల రామూర్తి, బీఎస్పీ తరపున ఎర్రా కామేశ్వరరావు, జై భీం భారత్ పార్టీ తరపున కొప్పుల శ్రీనివాసు, ఆలిండియా నేషనల్ రక్షసేన తరపున లకావత్ నాగేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా లింగాల రవికుమార్, వాసం రామకృష్ణ, ఎస్కే అజ్జులు, సోమగాని నరేందర్, లింగం కృష్ణ తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసిన అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి గౌతమ్ ప్రమాణం చేయించారు. నామినేషన్లను, అఫిడవిట్లను ఇతర ధ్రువీకరణ పత్రాల ను అధికారులు పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి తదితరులున్నారు.

నేడు చివరి తేదీ

నామినేషన్ల గడువు గురువారం సాయంత్రం 3 గంటలకు మగియనుంది. ఏప్రిల్ 18న లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఆ రోజు నుంచి గత ఆరురోజులుగా నామినేషన్లను స్వీకరిస్తున్నారు. గురువారం సాయంత్రం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ముగుస్తుందని రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. శుక్రవారం నామినేషన్ల వడపోత ఉంటుందని, ఆ తర్వాత 27, 28, 29 తేదీల్లో నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని చెప్పారు.



కాంగ్రెస్ పార్టీ తరపున రాయల నాగేశ్వరరావు నామినేషన్ ను దాఖలు చేస్తున్న ఆయన మద్దతుదారులు

మహబూబాబాద్ పార్లమెంట్‌కు ఆరోరోజు 12 నామినేషన్లు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ఆరోరోజు బుధవారం అత్యధికంగా 12 నామినేషన్లు వేశారు. వీరంతా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు తమ నామినేషన్ పత్రాలను అందించారు. కాగా, ఆరురోజుల్లో 20 మంది అభ్యర్థులు 31 సెట్‌ల నామినేషన్‌లను దాఖలు చేశారు. కాగా, గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగియనుంది.



రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీప్‌దాస్‌మున్షిని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి బుధవారం రాత్రి హైదరాబాద్‌లో కలిశారు. తండ్రి సురేందర్‌రెడ్డితో కలిసి వెళ్లారు. అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దీప్‌దాస్‌మున్షి నుంచి ఆయన భీఫారం తీసుకున్నారు.

విధులకు ఆటంకంపై ఫిర్యాదు

ఖమ్మంక్రైం, ఏప్రిల్ 24: పాస్‌పోర్టు అధికారుల విధులకు ఆటంకం కలిగించాడని అధికారులు ఖమ్మం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసిన ఓ యువకుడు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ ఇవ్వాలని అధికారులు చెప్పడంతో వారితో వాగ్వాదానికి దిగాడు. ఈ విషయంపై అధికారులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వడదెబ్బతో ఇద్దరి మృతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: మండల పరిధిలోని రాజీవ్ గృహకల్పకు చెందిన భాస్కర్ల నీరజ (81) వడదెబ్బతో బుధవారం మృతి చెందింది. నీరజ రాజీవ్‌గృహకల్పలో 4వ బ్లాక్‌లో నివాసం ఉంటుంది. ఎండ వేడిమితట్టకోలేక రెండు రోజులుగా వాంతులు, విరోచనాలతో బాధపడుతుంది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఎండతీవ్రత తట్టుకోలేక బుధవారం మృతి చెందింది.

కూసుమంచి: మండల కేంద్రానికి చెందిన ప్రతాపని రవి(45) వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రవి ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్‌లో పనిచేస్తున్నాడు. మూడు రోజుల క్రితం వడదెబ్బ సోకడంతో అస్వస్థతకు లోనయ్యాడు. వెం టనే ఖమ్మం తరలించగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

ఇంటర్‌లో 74.20 శాతం ఉత్తీర్ణత

- ▸ రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిన జిల్లా
- ▸ ఫస్టియర్‌లో 63.84 శాతం ఉత్తీర్ణత
- ▸ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 64 శాతం ఉత్తీర్ణత

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలను బధవారం విడుదల చేశారు. ఖమ్మం జిల్లా రాష్ట్ర స్థాయిలో ఇంటర్ మెదటి సంవత్సరంలో నాలుగో స్థానంలో ఉండగా, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచింది. కాగా జిల్లా వ్యాప్తంగా ఫలితాలు కొంత నిరాశపరిచాయనే చెప్పవచ్చు. గత రెండేళ్లుగా వచ్చిన ఫలితాలకంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉంది.

ఇంటర్మీడియట్ మెదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2022లో 14274 మంది పరీక్షలకు హాజరుకాగా 9869 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉత్తీర్ణత 69 శాతంగా ఉంది. 2023లో మెత్తం విద్యార్థులు 15450 మంది పరీక్షలకు హాజరుకాగా 10456 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో 67 శాతం ఉత్తీర్ణత సాదించారు. 2024లో మెత్తం విద్యార్థులు 16015 మంది పరీక్షలకు హాజరుకాగా 10224 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో 63.84గా ఉత్తీర్ణత శాతం సాధించారు. గత రెండేళ్ల కంటే ఉత్తీర్ణత శాతంలో వెనుకపడిందనే తెలుస్తుంది. గత మూడు సంవత్సరాలలోను బాలికలదే పైచేయిగా ఉంది.ఈ ఏడాది కూడ బాలికలే అదికంగా ఉత్తీర్ణత సాదించారు. బాలురు 55.85శాతం, బాలికలు 71.93 శాతం ఉత్తీర్ణత సాదించారు.

ద్వితియ సంవత్సరం జనరల్‌లో 2022లో 14,366 మంది పరీక్షలకు హాజరుకాగా 10,297 మంది ఉత్తీర్ణత సాధించారు. 2023లో 13,339 మంది పరీక్షలకు హాజరుకాగా 9,964 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 2024లో మెత్తం విద్యార్థులు 14,564 మంది పరీక్షలకు హజరుకాగా 10806 మంది ఉత్తీర్ణత సాధించారు. మెత్తంగా ఈ ఏడాది 74.20 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2022లో 71 శాతం, 2023 లో 74 శాతం ఉత్తీర్ణత సాదించారు. ద్వితియ సంవత్సరంలో బాలురు 67.77 శాతం, బాలికలు 82.52 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక ఓకేషనల్‌లో కూడా ఈ ఏడాది గతం కంటే తక్కువగానే ఉత్తీర్ణత సాధించారు. 2022లో మెదటి ఏడాదిలో 52 శాతం, 2023లో 56 శాతం, 2024లో 49.23 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 2022లో 64 శాతం, 2023లో 73 శాతం, 2024లో 67.79 శాతంగా ఉత్తీర్ణత సాధించారు.

కారణాలు..

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల నిరవ్వహణ లేకపోవడంతోనే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గిందనే చెప్పవచ్చు. మెత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెదటి సంవత్సరం విద్యార్థులు 14,274 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16,015 మంది పరీక్షలకు హాజరుకాగా, మెదటి సంవత్సరంలో 9,869 మంది, ద్వితీయ సంవత్సరంలో 10224 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉంటే ఉత్తీర్ణత శాతం పెరిగేదని పలువురు విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు.

బీసీ, మైనార్టీ గురుకులాల్లో

జిల్లాలోని ప్రభుత్వ ఆధీనంలోని బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొంత ఆశాజనకంగానే ఉన్నాయి. మైనార్టీ గురుకులాల్లో మెదటి సంవత్సరం విద్యార్థులు మెత్తం 365 మంది పరీక్షలకు హాజరుకాగా 266 మంది ఉత్తీర్ణత సాధించారు. 73 శాతం ఉత్తీర్ణతగా ఉంది. ద్వితీయ సంవత్సరంలో మెత్తంవిద్యార్థులు 284 మంది పరీక్షలకు హాజరుకాగా 262 మంది ఉత్తీర్ణత సాధించారు. 92 శాతం ఉత్తీర్ణతగా ఉంది. మెత్తం 649 మందికి 528 మంది పాసై 81 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బీసీ గురుకులాల్లో మెదటి సంవత్సరం విద్యార్థులు బాలురు448 మందికి 294 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మెత్తం 529 మందికి 379 మంది ఉత్తీర్ణత సాదించారు. బాలురు 65.63 శాతంగా, బాలికలు 71. 64 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో బాలురు 202 మందికి 185 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మెత్తం 183 మందికి 149 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 91.58గా, బాలికలు 81.42 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. కుంచపర్తి బీసీ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మెత్తం 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఫలితాలు సాధించారు.

అనారోగ్యంతో ఐటీసీ కార్మికుడు మృతి




పుష్పరాజు

బూర్గంపాడు, ఏప్రిల్ 24: ఐటీసీలో విధులకు హాజరైన కార్మికుడు అస్వస్థతకు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన చల్లా పుష్పరాజు(48) సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో క్యాజువల్ లేబర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రోజు మాదిరిగా విధులకు హాజరైన ఆయన అస్వస్థతకు గురై కిందపడిపోయాడు. గమనించిన తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బుధవారం మృతుడి కుమారుడు అవినాష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఐటీసీ బాధిత కుటుంబానికి పరిహారంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం.

ధాల్‌మిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్...

వైరా, ఏప్రిల్ 24: వైరాకు చెందిన ధాల్‌మిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2 నంబూరు మధుసూదన్‌రావు(61) అనారోగ్యంతో బుధవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. కొంతకాలం నుంచి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ధాల్‌మిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

గుండెపోటుతో వైద్యాధికారి శ్రీధర్‌వర్మ....



శ్రీధర్ వర్మ

భద్రాచలం, ఏప్రిల్ 24: భద్రాచలంలోని నీలా నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న డాక్టర్ బి.శ్రీధర్ వర్మ(44) బుధవారం గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన భద్రాచలానికి తీసుకువచ్చారు. భద్రాచలంలో సీనియర్ ప్రముఖ వైద్యులు డా. బి.సుబ్బరాజు కుమారుడైన శ్రీధర్‌వర్మ శస్త్ర చికిత్స వైద్యులుగా పేరుగాంచారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటు నాయకులు, ఐఎంఎ సభ్యులు, మృతదేహాన్ని సందర్శించి నివాళలర్పించారు.

వృద్ధురాలు..

ఖమ్మం క్రైం, ఏప్రిల్ 24: ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని బుర్హాన్‌పురానికి చెందిన అరుణ(66) ఇంటిలో మృతి చెందింది. ఆమె కుమారుడు ప్రతీక్ ఆస్ట్రేలియాలో ఉంటుండటంతో తల్లికి మంగళవారం నుంచి ఫోన్ చేస్తున్నాడు. ఆమె ఫోనుకు స్పందించకపోవడంతో సమీపంలోని బంధువులు, కార్పొరేటర్ పాలెపు రమణ పోలీసుల సహాయంతో ఇంటి వద్దకు వెళ్లి చూడగా ఆమె మృతి చెంది ఉంది. దీంతో మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతురాలి కుమారుడు వచ్చిన తరువాత అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలి

కామేపల్లి, ఏప్రిల్ 24: ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని బర్లగూడెం గ్రామంలో ఆర్ఆర్ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో గింజల నర్సింహరెడ్డి, దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, దేవండ్ల రామకృష్ణ, ఎరిరాం నాయక్, రాంజీ, ఇట్టా శ్రీను తదితరులున్నారు.

నేడు కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్

(ఆంధ్రజ్యోతిప్రతినిధి - ఖమ్మం), ఏప్రిల్ 24: ఖమ్మం లోక్ సభ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారైన రామసహాయం రఘురాం రెడ్డి గురువారం తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఉదయం 10గంటలకు కాల్వొడ్డు నుంచి ర్యాలీగా బయల్దేరి మధ్యాహ్నం రెండు గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రఘురాం రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరితో పాటు ఖమ్మం కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, పొదెం వీరయ్య, ఉమ్మడి జిల్లాకుచెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తదితరులు హాజరుకానున్నారు.

నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే భారీ ర్యాలీకి ఇప్పటికే పెద్దసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలిరావాలంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇంటర్‌లో ఫెయిల్.. విద్యార్థిని ఆత్మహత్య

ముదిగొండ, ఏప్రిల్ 24: ఇంటర్ ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన బుధవారం ముదిగొండలో జరిగింది. ముదిగొండ గ్రామానికి చెందిన వాగదాని యుగంధర్, నాగలక్ష్మిలకు కుమార్తె వైశాలి(17) కుమారుడు ఆకాష్ ఉన్నారు. కుమార్తె ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసింది. అయితే బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో వైశాలి మ్యాథ్స్-బీ సబ్జెక్టు ఫెయిల్ అయింది. దాంతో మనస్థాపానికి గురైన వైశాలి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఓ శుభకార్యానికి వెళ్లిన తల్లిదండ్రులు కూతురికి ఫోన్ చేయగా ఫోన్ ఎత్తకపోవడంతో పక్కింటి వారికి విషయం చెప్పగా వారు వెళ్లి చూసేసరికి వైశాలి ఇంట్లో ఉరేసుకుని ఉంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందిందని వైద్యులు తెలిపారు. ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేశారు.

1.38 కేజీల గంజాయి స్వాధీనం

మధిరటౌన్,ఏప్రిల్24: గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ 27,600 విలువ గల 1.380 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మధు తెలిపారు. బుధవారం మధిర టౌన్ ఎస్ఐ సంధ్య మధిరలోని నందిగామ బైపాస్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభించింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన ఎస్.కె. జాఫర్, పి. నరసింహారావుగా పోలీసులు గుర్తించామన్నారు. జాఫర్ మైలవరానికే చెందిన శివతో ఒరిసాలో మధు నుంచి 5కేజీల గంజాయిని తీసుకొని వచ్చి దానిని మైలవరంలో కొంత విక్రయించారని తెలిపారు. మిగిలిన గంజాయిని మధిరలో విక్రయించేందుకు తీసుకువస్తున్న క్రమంలో పట్టుబడ్డారని పేర్కొన్నారు.

దమ్మపేటలో రూ.4.51లక్షల నగదు పట్టివేత

దమ్మపేట, ఏప్రిల్ 24: ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అల్లిపల్లి బోర్డర్ చెక్‌పోస్టు వద్ద త నిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి రూ.4లక్షలు, మందలపల్లి క్రాస్ రోడ్డు తనిఖీ కేంద్రం వద్ద మరొక యువకుడి వద్ద నుంచి రూ.51వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి తెలిపారు. వారు నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

అనుమతులు లేని రెండు ఆస్పత్రుల సీజ్

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 24: ఖమ్మం నగరంలో ఏలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఆస్పత్రులను అధికారులు సీజ్ చేశారు. మార్చి 27 పాజిటివ్ హోమియోపతి, ఏప్రిల్ 2న ఆర్‌జీఆర్ హెర్బల్ ఆస్పత్రులను జిల్లా వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. కాగా బుధవారం మరోమారు నగరంలోని పాజిటివ్ హోమియోపతి, హెర్బల్ ఆస్పత్రులలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు, హోమియోపతి విభాగం రాష్ట్ర అడిషనల్ సంచాలకులు డాక్టర్ లింగరాజు, డాక్టర్ పరమేశ్వరనాయక్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రుల నిర్వహణ, అనుమతులను పరిశీలించారు. ఈ ఆసుపత్రులు వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్వహణ చేస్తున్నట్లు గుర్తించారు. కాలం చెల్లిన మందులను పరీక్షల కోసం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు. అవి సరైనవని నిర్ధారణకు వస్తే ఈ రెండు ఆసుపత్రులను రాష్ట్ర సంచాలకుల అనుమతితో పునర్నిర్మించుకోవడానికి అనుమతి కల్పిస్తామని, అప్పటి వరకు ఈ రెండు ఆసుపత్రులను మళ్లీ సీజ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీల్లో డెమో కాశీనాథ్, ఎస్‌వో నవీన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్ తదితరులున్నారు.

'రక్షణతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయండి'

సత్తుపల్లి, ఏప్రిల్24: బొగ్గు గన్నుల్లో రక్షణతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేస్తూ, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ (పీపీ) జీ.వెంకటేశ్వర్‌రెడ్డి సూ చించారు. బుధవారం ఆయన మండలంలోని కిష్టారం ఓసీ క్వారీని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెంరాజుతో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ పీవో ప్రహ్లాద్, కిష్టారం ఓసీ మేనేజర్ రామకృష్ణ, రమణరావు, సర్వే అధికారి శ్రీనివాస్, సంక్షేమాధికారి సందీప్ తదితరులున్నారు.

క్యాన్సర్ బాధిత బాలికకు చేయూత

మండలంలోని కిష్టారం ఎస్సీ కాలనీకి చెందిన పత్తిపాటి లక్ష్మీనారాయణ, స్వప్న దంపతుల ఏడేళ్ల కుమార్తె చైతన్యశ్రీ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న కిష్టారం ఓసీ పీవో వేదాద్రి నరసింహారావు ఓసీలోని ప్రాజెక్టు ఉద్యోగులందరి నుంచి సేకరించిన రూ.62,800నగదును బాధిత కుటుంబానికి అందించినట్లు మేనేజర్ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కిషోర్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ, సంక్షేమాధికారి విజయసందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో న్యూ విజన్ విజయకేతనం



ఫలితాలు సాధించిన విద్యార్థులతో కళాశాల చైర్మన్ ప్రసాద్

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఖమ్మం నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయదుందుభి మోగించింది. రాష్ట్రస్థాయి మార్కులు సాధించి, ఐఐటీ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తమ ఆధిపత్యాన్ని సాధించిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్. జీకేప్రసాద్ తెలిపారు. జూనియర్ ఎంపీసీ ఫలితాల్లో 470 మార్కులకు 468 మార్కులు గొర్రెపాటి లలనిక చౌదరి, చేపూరి ప్రణయ్, ఈదర వేద సంహిత 467, రావెళ్ల అజిత 467, స్వర్ణ మనస్విక్ 467, గుర్రం యశ్విత్ 467, గడ్డం భవ్య - 467, దొండేటి ప్రణిత- 467, గొడుగు రిషిత 467, బైపీసీలో 440 మార్కులకు 437 మార్కులు సూర్యతేజ సాధించారు. రాజపుత్ర శీతల్ 436, మాచినేని ఆకాంక్ష 436, తిరునగిరి నవీన 436, రొండ్ల రూపశ్రీ - 436, బోడ యశ్వంత్ 436, ఎం. బిందు ప్రియ 436, జిక్కుల సిరి 435, పిల్లలమర్రి సంహిత - 434, బానోత్ సంగీత - 434, తమ్మినేని తనూశ్రీ 434, షేక్ అఫ్రిన్ తానియ 434 మార్కులు సాధించారన్నారు. అదేవిదంగా - సీనియర్ ఎంపీసీలో నున్న మోహన్ ఆదిత్య, ఎన్. వెంకటసాయి అభిరామ్, కె. వర్షిత్, జి. మహస్వి 987/1000 మార్కులు, బైపీసీలో వి. జాగృతి పవార్, కె.జశ్వంత్‌రామ్, ఎస్.అఖిల 983 మార్కులు సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయి మొదటి టాప్ 10 మార్కుల్లో జూనియర్ ఎంపీసీ విభాగం నుంచి 63 మంది విద్యార్థులు, జూనియర్ బైపీసీ. విభాగం నుంచి 21 మంది విద్యార్థులు, సీనియర్ ఎంపీసీ విభాగం నుంచి 39 మంది విద్యార్థులు, సీనియర్ బైపీసీ విభాగం నుంచి 20 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో ఎంపీసీ, బైపీసీల్లో ఎక్కువ మంది 980, 970 మార్కులు సాధించారని, అదే విధంగా జూనియర్ ఎంపీసీ విభాగం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు 460 పైగా సాధించారని, జూనియర్ బైపీసీ విభాగంలో ఎక్కువ మంది విద్యార్థులు 430 మార్కులు పైగా సాధించినట్టు యాజమాన్యం తెలిపింది. ఈ ఘన విజయం న్యూవిజన్‌కే సాధ్యమైందని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తిక్, డైరెక్టర్ గోపిచంద్‌లు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంటర్‌ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వి.హాసిని - 992/1000 వైష్ణవి - 992, నాగ చైతన్య 988, చాతుర్య 986 చందనప్రియ - 986, షణ్ముఖ నంద ఆదిత్య 986, శామ్ శ్రీనీర్ 984 రామ్ తేజ - 984, సంతోష్ కుమార్ 984 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 1000 మార్కులకు సాయి కిరణ్ 989, సాద్విక్ 988, పూజిత 987, అయేషా తారనుమ్ 987, హరిప్రియ 983, జీషిత దేవి - 982, ఉమాశ్రీ - 981 మార్కులు సాధించా రు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు కె.హాసిని 468, వివేక్ 467, వర్షిత 467, భరత్ 467 సాధించారు. ఇంకా తరుణ్, యశస్వీ, సంతోష్ రెడ్డి, రేవంత్, సాయి సంజన, నిఖిల్, స్ఫూర్తి 466 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను జ్యోత్స్న 438, సిరిమహాలక్ష్మి 437, క్షీరజ, కె నవ్య, ఎ రోహిత్‌లు 436, స్వపరిక 434 సాధించి కళాశాల ప్రతిష్ఠను ఇనుమడించారని తెలిపారు.

సమష్టి కృషితోనే రాష్ట్ర స్థాయి మార్కులు

కార్పొరేటుకు దీటుగా ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు రావడానికి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమష్టి కృషియే కారణమని, అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇన్‌చార్జ్ ఏలూరి వంశీ కృష్ణ , నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో జరిగిన విజయోత్సవ వేడుకలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

ఇంటర్‌లో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్టు కళాశాల యాజమాన్యం తెలిపింది. 2023-24 విద్యాసంవత్సరానికి గాను తమ కళాశాల నుంచి మొదటి సంవత్సర విద్యార్థులు 107 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 63 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. జి.గణేష్ గౌతమ్ ఎంపీసీ గ్రూపు నుంచి 975 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎస్. సంధ్య 967, ఎ.చంద్ర సిద్ధార్థ 966, ఐ.రాజీవ్ 963, ఎ.గోపీచంద్ 960, ఎస్.కౌశిక్ 957, ఎం.వంశీ 957 ఎం.పి.సి గ్రూపు నుండి అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గణితం 2ఏలో-11 మంది, గణితం 2బీలో- 7మంది వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో 6మంది వందశాతం మార్కులు, రసాయన శాస్త్రంలో 6మంది వందశాతం మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపు నుంచి సిహెచ్. జీవన తేజశ్రీ 467, . ఆకిఫ్ అద్నాన్ ఖురేషి, సి.హెచ్. నిఖిత్ 466, సిహెచ్. నివేదిత, పి.వెంకట కౌశిక్ 465, సిహెచ్ భరత్, ఎన్.జాహ్నవి రెడ్డి 464, ఎస్.కె. కఫియ, ఎస్‌కె. సన, ఎం.రోషిణి, సఫియుద్దీన్ 463, కె.భువన్ 462, ఎ.స్రవిష్ట చౌదరి 461 జి.జీవన్ రుషిక్ 460 మార్కులు సాధించినట్లు వారు వివరించారు. ప్రథమ సంవత్సర ఎంపీసీ గ్రూపులో గణితం 1ఎలో 11 మంది, గణితం 1బిలో 15మంది, భౌతిక శాస్త్రంలో 41 మంది, రసాయన శాస్త్రంలో 16 మంది వందశాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డిలు విద్యార్థులను అభినందించి, భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

శ్రీచైతన్య విజయ దుందుభి



విజయచిహ్నం చూపిస్తున్న శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. సీనియర్ ఎంపీసీలో బి.అంజలి 993, కె.సిరి 991, ఎ.నీరజ 991, సీహెచ్. భార్గవ్ 991, వై.అంజలి 991, బి. పాండు, ఎస్కే రిజ్వాన, టి.యగ్నశ్రీ 990 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీలో మనోగ్న 987, పూజిత 986, వర్షిణి 986, ఎం.మానస 986, నసీమ 985, జూనియర్ ఎంపీసీలో ఎస్ సాకేత్, జి.రిషిక, కె.మణి కీర్తి, పి.ప్రణీతి, ఎస్.వినిల, టి.ఉత్తేజిత, బి.గణేష్ 468 సాధించిచారు. జూనియర్ బీపీసీలో 437 మార్కులు సాదించిన విద్యార్థులు బి.రిషిత, ఎ.జోత్స్న, ఎం.మనీషా, వి.ప్రియాంక, 436 మార్కులు సాదించిన విద్యార్థులు డి దుర్గా గుజిరి, కె.సాయి జశ్వంత్, శిమ్రా, ఎస్.వైష్ణవి, వి.లీరో, ఎ.విజయశ్రీ, సునైన తబ్సీం, పి.ప్రవళిక, కె.కీర్తన, కె.హసిని, వై. కావ్య ఉన్నారు. జూనియర్ ఎంపీసీలో 7గురు 468 సాధించారు. 40 మంది 467 మార్కులు సాధించారు. జూనియర్ బీపీసీలో 4గురు విద్యార్థులు 437 మార్కులు సాధించారు. 16 మందికి 436 మార్కులు వచ్చాయి. సీనియర్ ఎంపీసీలో 993 తోపాటు 9 మంది 990, సినియర్ బీసీసీలో 985 ఇద్దరికి, 980 మార్కులు 23 మంది సాధిచారు. విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఉత్తమ ప్రణాళికతో కూడిన శిక్షణ అధించడంతో మార్కులు సాధించారన్నారు. ఇంటర్‌లో స్టేట్ మార్కులతో పాటు పోటీ పరీక్షలలో ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అకడామిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్ మాధుర్, వర్మ, ఏజీఎం బ్రహ్మం ప్రకాష్, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ జయకేతనం



విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావు తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు ఎస్. సుజిత్ 467, బి. నిహారిక 467, యం. ప్రేమ్‌సాయి 466, జి. దివ్యతేజ 466, మెహమ్మద్ సాదియా ఫిరోస్ 466, పి.పూజిత 465, ఎన్.వెంకట సాయి ప్రేణిత 465, బి.చరిష్మా 465, బాలు, ఈశ్వర్, వెంకట్ 465 సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బీసీపీ విభాగంలో 440 మార్కులకు లింగాల ఆశ్రిత 433, ఎన్.జాహ్నవి 432, ఆవుల. జాహ్నవి 431, చీరల. మణికంఠ 429, కె.రూపాశ్రీ 429 తోపాటు 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 21 మంది ఉన్నారని తెలిపారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో ఎన్. లక్ష్మీప్రసన్న 989, పి.సాయితేజ 986, వి.విగ్నేష్ 985, ఎ.త్రిష 985 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బీపీసీలో వై. లిఖిత 985, వాసు శ్రీహిత 969, ఫరీన్ బేగం 968 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల ప్రిన్సిపాల్స్ వి.సతీష్, భాస్కర్ రెడ్డి, శాంతి అధ్యాపకులు పాల్గొన్నారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమి హవా

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాలలో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమి ఉత్తమ ఫలితాలు సాధించిందని జూనియర్ కళాశాల యాజమాన్యం తెలిపింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో దరావత్ అంజలి 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ సాధించిందన్నారు. బోడా ప్రియాంక 434, వాంకుడోత్ తేజస్వీ 431, మోక్షిత శరణ్య సానియా 430 సాధించారు. అంతేకాకుండా హర్షిత 428, పూజిత 427, మహి 424, స్ఫూర్తి 424, స్నిగ్ధ 424, క్షేత్ర 423, ముబస్సిర 422, ప్రణమ్య 420, తో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాదించారని తెలిపారు. 78 మందికి ఏ గ్రేడ్‌లు వచ్చాయని కళాశాల యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం, అధ్యాపక అధ్యాపేకతర సిబ్బంది అభినందించారు.



విద్యార్థులతో అకాడమి డైరెక్టర్లు

రామాలయంలో నిత్యకల్యాణాలు పునః ప్రారంభం



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, ఏప్రిల్ 24: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్య కల్యాణాలు బుధవారం నుంచి పునః ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో మంగళవారం వరకు నిత్యకల్యాణాలను నిలిపివేశారు. బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం నుంచి నిత్యకల్యాణాలు ప్రారంభమయ్యాయి. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం గావించారు.

ముఖ్యమంత్రి పంద్రాగస్టు

ప్రమాణం హాస్యాస్పదం

» బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

మణుగూరు, ఏప్రిల్ 24: రైతు రుణమాఫీలు ఆగస్టు 15న చేస్తానని భద్రాద్రి రాముడిపై సీఎం ప్రమాణంచేయడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత విమర్శించారు. ఏ యేడాది ఆగస్టు 15న రుణమాఫీ చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. బుధవారం మణుగూరులో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు కేవలం ఓట్ల కోసమే వస్తారని ఆ తర్వాత వాళ్లు జంప్ అవుతారని బీఆర్ఎస్ పార్టీ కవిత ఆరోపించారు. మార్పుకోసమని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓటు వేశారని, ప్రజలు అదే మార్పును ప్రస్తుతం కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఏకైక మహిళ అభ్యర్థిగా తానే గెలవబోతున్నానని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలతో సంబంధాలు లేవని, అసలు వారికి అడ్రస్సే లేదన్నారు. ఓట్ల కోసం ఎక్కడి నుంచో వచ్చి తర్వాత కనిపించకుండా పోతారని అన్నారు. మానుకోటకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే గంట సేపు ఎదురు చూస్తే కానీ 100 మంది జమ కాని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కేసీఆర్ వస్తున్నారంటే వేలాది మంది హెలీకాప్టర్ వైపు చూసే వారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కోలేటి భవానీశంకర్, పోశం నర్సింహారావు, సతీష్, రాంబాబు, పటేల్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు .

మీరు నాకు.. మీకు నేను..

» నామా, పోట్ల మధ్య నవ్వుల పువ్వులు



పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకొంటున్న నామా, పోట్ల

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్ 24: ఖమ్మం కలెక్టరేట్‌లో బుధవారం విచిత్ర సన్నివేశం చోటు చేసుకుంది. ఒకనాడు టీడీపీలో కలిసి మెలిసి తిరిగిన మిత్రులు ఇప్పుడు వేర్వేరు పార్టీల్లో ఉండగా.. నామినేషన్ల సందర్భంగా ఎదురుపడ్డారు. వారిలో ఒకరు ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ నామా నాగేశ్వరరావు కాగా, మరొకరు ఖమ్మం కాంగ్రెస్ లోక్‌సభ టికెట్ ఆశావహుడు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు. బీఆర్ఎస్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్‌కు రాగా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న పోట్ల నాగేశ్వరరావు నామినేషన్ వేసేందుకు వచ్చారు. ఇద్దరు ఎదురుపడడంతో జై తెలంగాణ అంటూ నామా, జై కాంగ్రెస్ అంటూ పోట్ల చిరునవ్వుతో పలకరించుకున్నారు. దీంతో అందరిలోను నవ్వుల పువ్వులు విరిశాయి. మీరు నాకు, మీకు నేను.. ఆల్‌దిబెస్ట్ చెప్పకొందామంటూ షేక్ హ్యాండ్ తీసుకుని వెళ్లిపోయారు.

గురుకులాల్లో తగ్గిన ఇంటర్ ఉత్తీర్ణత

» ద్వితీయ సంవత్సరంలో తగ్గిన 4.48 శాతం

» ప్రథమ సంవత్సరంలో తగ్గిన 10.13 శాతం

భద్రాచలం, ఏప్రిల్ 24: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఈ ఏడాది నిర్వహించిన ఇంటర్ పరీక్ష ఫలితాలు గత ఏడాదితో పోలిస్తే తగ్గాయి. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 1,375 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1,145 మంది ఉత్తీర్ణత సాధించారు. 230 మంది ఫెయిలయ్యారు. 2023లో 87.75 శాతం ఉత్తీర్ణత సాధించగా 2024లో 83.27 శాతం మాత్రమే నమోదైంది. గుండాల గురుకుల కళాశాల (కొత్తది)లో 16 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు. గుండాల బాలుర గురుకుల కళాశాల (పాతది) 93 మందికి 93 మంది ఉత్తీర్ణత సాధించడంతో వంద శాతం ఫలితాలు వచ్చాయి. సింగరేణి గురుకుల బాలుర కళాశాలలో 23 మంది విద్యార్థులకు గాను 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ 56.52 శాతం కనిష్ట ఉత్తీర్ణత వచ్చింది.

తిరుమలాయపాలెం గురుకుల బాలుర కళాశాలలో 38 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ 60.53 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ఎంపీసీలో భద్రాచలం గురుకుల కళాశాలకు చెందిన కె.చందన 982/1000, ఖమ్మం ఎస్వోఈ బాలుర కళాశాలకు చెందిన కె.యుగంధర్ 975/1000, ఎస్వోఈకే చెందిన జె.ఆకాష్ 989/1000, భద్రాచలం సీవోఈ బాలికల కళాశాలకు చెందిన బి.శ్రావణి 978/1000, డి.అనుశ్రీసాయి 978/1000 మార్కులు సాధించారు.

ఫలితాలు తగ్గిన కళాశాలలపై చర్యలు?

ఇంటర్ ద్వితీయ, ప్రథమ సంవత్సర ఫలితాల్లో అతి కనిష్ఠస్థాయిలో ఫలితాలుసాధించిన కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంపై శాఖపరంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు విద్యాశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో తిరుమలాయపాలెం, కృష్ణసాగర్ కళాశాలలు కనీసం 35 శాతం ఫలితాలు కూడా సాధించక పోవడం గమనార్హం. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కనిష్ఠ ఫలితాలు సాధించిన కళాశాలల అధ్యాపక బృందంపై చర్యలు తీసుకునే అవకాశాలు లేకపోలేదని సమాచారం.

ప్రథమ సంవత్సరంలో తగ్గిన ఉత్తీర్ణత

ప్రథమ సంవత్సరంలో గత ఏడాదికంటే 10.13 శాతం ఫలితాలు తగ్గాయి. ఈ ఏడాది 1,443 మంది పరీక్షలకు హాజరు కాగా 1,016 మంది ఉత్తీర్ణత సాధించారు. 2023లో 80.54 శాతం ఉత్తీర్ణత రాగా 2024లో 70.41 శాతం ఉత్తీర్ణత వచ్చింది. తిరుమలాయపాలెం గురుకుల కళాశాలలో 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 13 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 69.23 శాతం ఉత్తీర్ణత రాగా ఈసారి 30.95 శాతం ఉత్తీర్ణతకు ఫలితాలు తగ్గాయి. కృష్ణసాగర్ బాలుర కళాశాలలో 77 మందికిగాను 26 మంది ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 55.68 శాతం ఉత్తీర్ణత రాగా ఈసారి 33.77 శాతానికి పడిపోయింది.

భద్రాచలం సీవోఈ బాలికల కళాశాలకు చెందిన బి.పూజిత ఎంపీసీలో 467/470, ఎస్వోఈ ఖమ్మానికి చెందిన ఆర్.భానుకుమార్ ఎంపీసీలో 465/470, వైరాలోని యుఆర్‌జేసీ బాలికల కళాశాలకు చెందిన బి.లేఖన బైపీసీలో 428/470, భద్రాచలం సీవోఈ బాలికల కళాశాలకు చెందిన ఇ.అనిత 427/470, అన్నపురెడ్డిపల్లి యూఆర్‌సీజే బాలికల కళాశాలకు చెందిన బి.శ్రీనిధి సీఈసీలో 490/500 మార్కులు సాధించారు.

హరీష్‌రావు హెలీకాప్టర్ తనిఖీ



హెలీకాప్టర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 24: బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నామినేషన్ అనంతరం జరిగిన ఎన్నికల ప్రచారసభకు ఖమ్మం వచ్చిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రయాణించిన హెలికాప్టర్‌ను జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎటువంటి జప్తు చేయాల్సిన సామగ్రి దొరకలేదని ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

» సహాయ ఎన్నికల అధికారి వేణుగోపాల్



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న వేణుగోపాల్

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 24: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, కరెంటుం, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. అంతకు ముందు అశ్వారావుపేట సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. సమావేశంలో తహసీల్దారు కృష్ణప్రసాద్, నరేశ్, జగీశ్వరప్రసాద్, సంధ్యారాణి, పుల్లారావు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్‌నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్నికల తర్వాత

బీఆర్ఎస్ దుకాణం బంద్

» ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్



సమావేశంలో మాట్లాడుతున్న కేతినేని హరీష్

ఖమ్మం మామిళ్లగూడెం, ఏప్రిల్ 24: తెలుగు రాష్ట్రాలను భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్, జగన్ ద్వయానికే దక్కుతుందని, ఈ ఎన్నికల్లో ఆంధ్రాలో జగన్ ఇంటికి.. తెలంగాణాలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈ ఎన్నికల్లో ఓడిపోతాడని, జగన్ గెలుస్తాడంటూ జోస్యం చెప్పిన కేసీఆర్ మాటలను ఆయన ఖండించారు. బుధవారం టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవనంలోవ నిర్వహించిన సమావేశంలో కేతినేని మాట్లాడారు. ఆంధ్రాలో జగన్ గెలుస్తాడనే సమాచారం ఉందన్న కేసీఆర్‌కు.. కూతురు జైలు నుంచి విడుదల సమాచారం ఉందా అని ఎద్దేవా చేశారు. ఏపీని సైకో జగన్ సర్వనాశనం, చేస్తే తెలంగాణాలో జాతి సంపదను కొల్లగొట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను, ఉద్యమకారులను, నిరుద్యోగులను, ఉద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే ఫోన్ టాపింగ్ కేసులో కేటీఆర్‌ను చంచల్ గూడా జైలు పంపించడం ఖాయమని... ఆ సమాచారమైనా మీ వద్ద ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారని, ఇలాంటి ప్రేలాపనలు మానకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కన్నేటి పృథ్వీ, బోయిన వెంకన్న, చింతనిప్పు నాగేశ్వరావు, కొలికొండ మురళి, బోడెంపూడి రవి, బానోత్ శ్రీను, సామినేని వెంకటేశ్వర్లు, ఏపూరి సత్యం, జక్కంపూడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులకే కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ ఇవ్వాలి

» డీసీసీ అధ్యక్షుడికి రాయల నాగేశ్వరరావు వినతి



పువ్వాళ్లకు వినతిపత్రం అందజేస్తున్న రాయల నాగేశ్వరరావు

ఖమ్మం సంక్షేమవిభాగం, ఏప్రిల్ 24: ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ టిక్కెట్‌ను స్థానికంగా ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులకే ఇవ్వాలని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్‌ను కోరారు. బుధవారం ఖమ్మంలో రాయల నాగేశ్వరరావు డీసీసీ అధ్యక్షుడికి అనుచరులతో కలిసి వినతిపత్రం అందించారు. గతంలో కాంగ్రెస్ టిక్కెట్‌ను స్థానికేతురలకు కేటాయించి గెలిపించిన తర్వాత ఆయా నాయకులు కార్యకర్తలకు అందుబాటులో లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఇబ్బందులను పట్టించుకోలేదన్నారు. టిక్కెట్ జాప్యం జరిగే కొద్ది కార్యకర్తల్లో నైరాశ్యం ఏర్పాడుతుందన్నారు. త్వరగా తేల్చాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ జోక్యం చేసుకోవాలని కోరారు.



సింహాచలంలో ఖమ్మం చిన్నారుల నృత్యప్రదర్శన

ఖమ్మంసాంస్కృతికం,ఏప్రిల్24: ఏపీలోని సింహాచలం వరాహ లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో ఖమ్మం చిన్నారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న 365 రోజుల నిత్య భజన సంకీర్తన కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఖమ్మం అభినయరుద్ర నాట్యాలయ చిన్నారులు భరత నాట్య ప్రదర్శన నిర్వహించి ఆహుతుల అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా నాట్యాలయ గురువు కణతాల ఫణిల్‌తో పాటు చిన్నారి కళాకారులను దేవస్థానం అధికారులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.



ఎస్సీ గురుకులాల ఫలితాలు తిరోగమనం

- గతేడాది 90శాతం.. ఇప్పుడు 79శాతమే
- ఎస్సీ నియోజకవర్గాల్లో తగ్గిన ఉత్తీర్ణత శాతం

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్ 24: ఎస్సీ గురుకులాల పర్యవేక్షణా లోపం ఇంటర్ ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపింది. జిల్లా వ్యాప్తంగా ఇతర కాలేజీల్లోని ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. కానీ సాంఘీక సంక్షేమశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ గురుకులాల కాలేజీల్లో మాత్రం కనీసం గతేడాది ఉత్తీర్ణత ఫలితాలు కూడా సాధించ లేక పోవటంతో విద్యార్థుల తల్లి, దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ నియోజకవర్గాలైన సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో 55శాతం ఉత్తీర్ణత సాధించటంతో ఎస్సీ గురుకులాల కాలేజీ విద్య ఇంటర్ ఫలితాల సందర్భంగా చర్చనీయాంశంగా మారింది. గతేడాదిలో ఇంటర్ ఫలితాలు ఎస్సీ గురుకులాల ఖ్యాతీని పెంచాయి. 2022-23 ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 90శాతం బాలురు, బాలికలు ఉత్తీర్ణత సాధించారు. కాగా ఈ ఏడాది 79శాతమే సాధించారు.

విద్యాలయాల వారీగా ఫలితాలు

జిల్లాలో2023-24 విద్యాసంవత్సరంలో 13ఎస్సీ గురుకులాల కాలేజీలు ద్వారా ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించారు.వీటిలో దన్వాయిగూడెం బాలికలు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. సత్తుపల్లి 55శాతం, ముదిగొండ 61శాతం ఉత్తీర్ణత సాధించారు. వైరా 82శాతం, టేకులపల్లి 96 శాతం, కల్లూరు 81శాతం, నేలకొండపల్లి 81శాతం, ఖమ్మం బీఆర్ 98శాతం, ఆడవీమల్లేలా 82శాతం, ఎర్రుపాలేం 89శాతం, తిరుమలాయపాలేం 82శాతం, కూసుమంచి 89శాతం ఉత్తీర్ణత పొందారు.జిల్లావ్యాప్తంగా ప్రథమ సంవత్సరంలో 941 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 739మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 889మందికి 774మంది బాలబాలికలు ఉత్తీర్ణత సాధించారు. కాగా ఖమ్మం ఎస్సీ గురుకులంలో బైపీసీ విద్యార్థి కీర్తి 989మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు.

స్టేట్ ర్యాంకులు సాధించిన గురుకుల విద్యార్థినులు



మానస



నాగమణి



సింధు

వైరా: ఖమ్మంజిల్లా వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల(జనరల్) జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎస్.భవిత ఎంపీసీ విభాగంలో 466మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థిని డి.మానస 435 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని పి.నాగమణి 985 మార్కులు, బైపీసీలో ఎం.సింధు 975 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ బత్తుల రమ అభినందించారు.

సత్తాచాటిన సత్తుపల్లి విద్యార్థులు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్24: ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు టౌన్ ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

విద్యాభారతి జూనియర్ కళాశాలలో

స్థానిక విద్యాభారతి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో డీ.కృష్ణకౌషిక్‌రెడ్డి 467మార్కులు, బైపీసీలో కే.గిరిజానివేదిత 430, యూ.ఆదిత్య 429, సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో జీ.భరద్వాజ్ 988, కే.బాలాజీ987మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ జీవీ.లింగారెడ్డి, డైరెక్టర్ మండడపు సత్యనారాయణ, అధ్యాపక బృందం అభినందించారు.

శ్రీ నారాయణ కళాశాలలో...

స్థాపించిన మొదటి సంవత్సరంలోనే గుడిపాడు రోడ్డులోని శ్రీనారాయణ కళాశాల విజయభేరి మోగించింది. ఎంపీసీ ఇంగ్లీషు మీడియంలో 470 మార్కులకు గానూ ముగ్గురు విద్యార్థులు సీహెచ్.ఆకాష్, బీ.అజయ్, కే.గోవర్ధన్ 467మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఎంఈసీలో 431మార్కులతో పీ.రత్నశేఖర్ టౌన్‌ఫస్ట్ కాగా సీఈసీలో బీ.సాయిమోహన్‌రావు 447మార్కులతో టౌన్ సెకండ్ సాధించాడు. విద్యార్థులను కళాశాల చైర్మన్ రామకృష్ణమాచార్య, డైరెక్టర్ డీ.మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజాకృష్ణ, డీ.కృష్ణారెడ్డి భినందించారు.

శ్రీవాణీ కళాశాలలో...

సీనియర్ ఎంపీసీలో టీ.లక్ష్మీవైష్ణవి 991, జూనియర్ బైపీసీలో జే.లక్ష్మీప్రియాంక 436మార్కులు సాధించినట్లు టౌన్‌ఫస్ట్ సాధించినట్లు శ్రీవాణీ కళాశాల ప్రిన్సిపాల్ పాలా ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. అంతేకాకుండా కే.సోనీ 435, పీ.ధరణీ 434, డీ.భువన 434, జూనియర్ ఎంపీసీలో ఆర్.జయరమ్యశ్రీ, పీ.గీతాశ్రీమాధురి, కే.అశ్వితలు 470మార్కులు చొప్పున సాధించారన్నారు.



శ్రీనారాయణ కళాశాలలో విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఎస్‌బీఎస్ ప్రభుత్వ బాలుర కళాశాలలో...

సత్తుపల్లి ఎస్‌బీఎస్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీటియేట్ ఫలితాలలో విజయదుందుభి మోగించారు. ఈసీటీలో బండి సోను సాత్విక్ 911 మార్కులు, హెచ్‌ఈసీలో బోడబోయిన శివరాం 886, ఈటీలో సోయం సంతోష్ 872, సీఈసీలో మందా చంద్రశేఖర్ 769, హెచ్‌ఈసీలో దాసరి వేదరాజు 762మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో...

సీనియర్ ఇంటర్ ఎంపీసీలో మాయర శ్రీనవ్య (985), గౌర నాగలక్ష్మీ (951), బైపీసీలో వీరబోయిన నవ్య (964), రేపల్లె గాయిత్రి (916), సీఈసీలో కుంజా పావని (790), బండారు వర్షిణి (725), హెచ్‌ఈసీలో తేళ్లూరి వైష్ణ (830), పూనెం అంజలి (801), జూనియర్ ఇంటర్ ఎంపీసీలో గుంజా సంధ్య (425), భూతం కీర్తన (417), బైపీసీలో పఠాన్ సానియా (430), చింతమళ్ల శ్రావ్య (408), సీఈసీలో వేంపాటి విజయలక్ష్మీ (297), పోతిని లక్ష్మీ తిరుపతమ్మ (276), హెచ్‌ఈసీలో సాగబోయిన రిషిత (336), యెట్టి మహేశ్వరి (332), మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బీ.భాగ్యలక్ష్మీ తెలిపారు. కాగా మొదటి సంవత్సరంలో 82మందికి 33మంది (40.24శాతం), ద్వితీయ సంవత్సరంలో 90మందికి 54 మంది (60శాతం) ఉత్తీర్ణులయ్యారు.

మధిర ప్రభుత్వ విద్యార్థుల ప్రభంజనం

మధిర, ఏప్రిల్ 24: మధిరలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులతో సత్తాచారు. సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీ గ్రూపులో టీ అభిలాష 902 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఇదే కళాశాలలో సీఈసీ గ్రూపులో డీ.గోపి 793 మార్కులతో జిల్లా ర్యాంకర్‌గా ప్రతిభ చాటాడు. ఈ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 17మందికి 12మంది (70.59శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐవీ రాజకుమారి తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 54.55 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. ఈ కళాశాలలో ఎంపీసీలో ఎం విజయ్‌కుమార్ 842మార్కులు, జీ సౌమ్య 702 మార్కులు, బైపీసీలో షేక్ అఫ్రీన్ 782 మార్కులు, వైపీ రమ్య 768మార్కులతో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ఒకేషనర్ కోర్సులలో ప్రథమ సంవత్సరం 100శాతం ఫలితాలు రాగా, ద్వితీయ సంవత్సరంలో 28.57శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యు గ్రూపులో ఏ.కీర్తన 922 మార్కులు సాధించింది. ఈటీ గ్రూపులో రామకృష్ణ 893 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో ఎం వర్ష ఎంపీసీలో 466 మార్కులతో స్టేట్ ర్యాంకర్‌గా నిలిచింది. ప్రథమ సంవత్సరం ఈటీ గ్రూపులో త్రివిక్రమ్ 485మార్కులు సాధించాడు. ఎంపీహెచ్‌డబ్ల్యు గ్రూపులో ప్రథమ సంవత్సరం కే రేష్మా 480మార్కులు సాధించి తన సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ జయదాసు తెలిపారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

వైరా: వైరా మండల పరిధిలోని మూడు గురుకుల బాలికల జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటారు. వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. 32 మందికిగానూ నూరుశాతం ఉత్తీర్ణులయ్యారు. ఎం.సింధు975, టి.ప్రవళ్లిక972, డి.ఉషారాణి 970మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 28మందికిగానూ 26మంది ఉత్తీర్ణులయ్యారు. 92.8శాతం ఉత్తీర్ణత శాతం లభించింది. పి.నాగమణి 985 మార్కులు, ఎస్.సోనుశృతి 983, ఆర్.నందిని 979మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో 37మందికిగానూ 35మంది ఉత్తీర్ణులయ్యారు. 94.5శాతం ఉత్తీర్ణత లభించింది. ఎస్.భవిత 466మార్కులు, వి.శరణ్యా 462, ఏ.స్వాతి 460మార్కులు, జూనియర్ బైపీసీలో 28మందికిగానూ 25మంది ఉత్తీర్ణులయ్యారు. 89శాతం ఉత్తీర్ణత లభించింది. డి.మానస 435, పి.రోషిణి 433, బి.గౌతమి 428మార్కులు సాధించారు. ముసలిమడుగులోని గిరిజన గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఎంపీసీలో ఫస్ట్‌ఇయర్ ఎంపీసీలో భూక్యా భార్గవి 462, బైపీసీలో భూక్యా లేఖన 428మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మూడ్ సంధ్య 965మార్కులు, బైపీసీలో శెట్టి సింధు 951మార్కులు సాధించారు. వైరాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో 83శాతం, ఎంపీసీలో 80శాతం, ప్రథమ సంవత్సరం బైపీసీలో 70శాతం, ఎంపీసీలో 65శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం అన్ని విభాగాల్లో 22.44శాతం, ద్వితీయ సంవత్సరంలో 43.13శాతం ఉత్తీర్ణత సాధించారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంరూరల్: ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో మండలంలోని పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఆయేషా బుధవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ మీడియట్ పరీక్ష తమ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. రెండో ఏడాది ఎంపీసీలో మొత్తం 38 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 37మంది ఉత్తీర్ణత సాధించారు. 94శాతం ఉత్తీర్ణత నమోదు అయిందన్నారు.

ఇంటర్‌లో క్రాంతి కాలేజీ ప్రభంజనం

వైరా, ఏప్రిల్ 24: ఇంటర్మీడియేట్ ఫలితాల్లో వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో ఎం. గౌతమి 500 మార్కులకు 464 మార్కులు,ఎం.శ్రావణి444 మార్కులు, ఎన్. భవాని 436 మార్కులు, సీహెచ్. సౌజన్య 428మార్కులు, ఎంపీసీలో షేక్.సానియా 448, రియాజ్ 440, బైపీసీలో జి.భాగ్యలక్ష్మీ 422మార్కులు, హెచ్‌ఈసీలో ఎండీ.ఫరీనా 436మార్కులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో షేక్.రిజ్వాన 945మార్కులు, ఎంపీసీలో షేక్. మైబూబీ 938 మార్కులు, షేక్.హర్షద్ 908మార్కులు, బైపీసీలో బి.షారోన్ 880మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు అభినందించారు.



విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న దృశ్యం

సత్తా చాటిన మధు విద్యార్థులు

వైరా, ఏప్రిల్24: వైరాలోని మధు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియేట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగుర వేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎన్.నవీన్‌తేజ 981 మార్కులు, ఎం.కల్యాణి 954 మార్కులు, బైపీసీలో కె.స్వర్ణప్రియ 941, కె.రమ్యశ్రీ 937 మార్కులు, సీఈసీలో ఎన్.ఉమామహేశ్వరి 892, పి.రాణి 852మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో వి.గోపి 444మార్కులు, ఎం.దివ్యశ్రీ 419, బైపీసీలో ఏ.కేతన 394, సీఈసీలో ఏ.సాయినితిన్ 471మార్కులు సాధించారు.వీరినిమధు విద్యాసంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షుడు ప్రసాదరావు అభినందించారు.

జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన బోనకల్ కళాశాల

బోనకల్: ఇంటర్ ఫలితాల్లో బోనకల్ కళాశాల ప్రథమ స్థానం సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 79 మందికి 51, రెండో సంవత్సరంలో 77కి 58 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం 64, ద్వితియ సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలన్నింటిలో అగ్రగామిగా నిలిచారు.

ఆర్జేసీ ఉత్తమ ఫలితాలు

ఖమ్మంఖానాపురంహవేలి: ఆర్జేసీ జూనియర్ కళాశాల విద్యార్థులు తమసత్తా చాటి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో యు. హరిక 983, సిహెచ్ .కార్తికేయ 980, ఏ.యువరాజ్ 964, బైపీసీలో ఎం.హసినీ 970,వి. ఇందుషా959, డి.శ్రీచరిత 956 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం సీఈసీలో పి.కార్తీక్ 468,ఎంపీసీలో ఎస్.భువనేశ్ బాబు 453,బైపీసీ మొదటి సంవత్సరంలో కె.రాకేష్ 413, మార్కులు సాధించినట్లు కృష్ణ వివరించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం కార్యాచరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇన్‌చార్జి టి. ఉపేందర్ పాల్గొన్నారు.

సిరిచైతన్య విజయకేతనం

ఖమ్మంఖానాపురంహవేలి:ఇంటర్ మీడియట్ ఫలితాలలో ఖమ్మంలోని సిరి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే.సంగిత 981, కే.దివ్య , 979, కే.సాయి కుమార్ 978, వి.లెనిన్ 977 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో పి.నందిని 922, ఎం.దివ్య 913, సీఈసీ విభాగంలో బి.ఉమమహేశ్వరి 905, బి.గౌతమ్ 892 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో విభాగంలో టీ.అక్షరనందన్ 459 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సోమయ్య అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేణు, అధ్యాపకులు రామారావు, రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం

ఖమ్మంఖానాపురంహవేలి: ఎస్ఆర్ జూనియర్ కాలేజీ, ఖమ్మం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదా రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఎం.పీ.సీ విభాగంలో 468మార్కులు సాధించిన ఇందూరి రశ్మిత, జూనియర్ బైపీసీ విభాగంలో 437 మార్కులు సాధించిన మేరీ తేజస్విని, సాయి వర్షిత అభినందించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 993 మార్కులతోస్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచిన శీలం నందితారెడ్డి, సీనియర్ బైపీసీ విభాగంలో 990 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ గా నిలిచిన తేజస్విని ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఎంపీసీ విభాగం నందు 467 మార్కులు సాధించిన వారు 12 మంది ఉన్నారు. వీరిని అకాడమీ డైరెక్టర్స్ .సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సీఈఓ ఎం సురేందర్ రెడ్డి అభినందించారు.

వెలాసిటి విజయభేరి

ఖమ్మం ఖానాపురంహవేలి: నగరంలోని వెలాసిటి కళాశాలకు చెందిన జూనియర్ ఎంపిసిలో బి.శ్రావణి 468, బేగ్ 466, సంతోష్ 465, బైపిసిలో జి కృష్ణ సాయి కీర్తి 433, డి.జ్యోత్స్న 424, సీనియర్ ఎంపీసీలో ఏ నిహారిక 991, బైపీసీలో సంజన 977 మార్కులు సాధించారని కళాశాల చైర్మెన్ శెట్టి లక్ష్మణ్‌రావు, డీన్ మహ్మద్ యాకూబ్ అభినందించారు.

మూడు ర్యాంకులు సాధించిన తల్లాడ విద్యార్థులు

తల్లాడ: ఇంటర్ ఫస్టఇయర్ ఎంపీసీలో స్థానిక కేఎస్ఎం కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు మార్కులు సాధించారు. మల్లవరం గ్రామానికి చెందిన కటికి పూజిత, మహ్మద్ రజీమూన్‌బేగం, తల్లాడకు చెందిన పల్లెలాపాటి భరత్‌కుమార్ 468 మార్కులు, కటికి శరణ్య 467మార్కులతో రాష్ట్ర రెండో ర్యాంకు సాధించింది. కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ అభినందించారు.

విగ్రహా ప్రతిష్ఠలు.. జాతరలు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్24: వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సత్తుపల్లి మండలంలోని కొత్తూరులోని జ్ఞానసాయి దేవాలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ముగిసిన అంకమ్మతల్లి తిరునాళ్లు

మండలంలోని బేతుపల్లి, సదాశివునిపేటలోని అంకమ్మ, మహాలక్ష్మీ అమ్మవార్ల ఆలయాలలో నిర్వహిస్తున్న వార్షిక తిరునాళ్ల మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బేతుపల్లిలో తెల్లవారుజామున అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, బద్దెగొర్రె, చంద్రపట్నం, సాంస్కృతిక కార్యక్రమాలతో తిరునాళ్లు పూర్తయ్యాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోగా బద్దెగొర్రె కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. సదాశివునిపేటలో నేడు బద్దెగొర్రె, చంద్రపట్నం కార్యక్రమాలు చేపట్టనున్నారు.

సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

వేంసూరు: మండల పరిధిలోని లింగపాలెంలో రామాలయంలో బుధవారం ఉదయం సీతారా మచంద్రస్వామి, లక్ష్మణ, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభం, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అంకమ్మజాతర ప్రారంభం

తల్లాడ: తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోని అంకమ్మదేవాలయంలో బుధవారం అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల జాతర ప్రారంభమైంది. విఘ్నేశ్వరపూజ, అమ్మవార్లకు అభిషేకం, చీరలు, సారెలతో మొక్కులు తీర్చుకోవడం వంటి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు దొడ్డా చిన్నశ్రీనివాసరావు, మారెళ్ల దేవేందర్, దుగ్గినేని సత్యనారాయణ, నున్నా వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డా సాందీపులు, దిరిశాల వెంకటయ్య పాల్గొన్నారు.



జ్ఞానసాయి ఆలయంలో తుమ్మల పూజలు

రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ

ఖమ్మంరూరల్: మండల పరిధిలోని పొలిశెట్టిగూడెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. గ్రామంలో విగ్రహలను ఊరేగింపు చేశారు. మహిళలు కోలాటాలు, నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. విగ్రహలకు ప్రజలంతా పూజలు చేశారు. కుంకుమ పూజలు చేశారు. అనంతరం ఆలయంలో విగ్రహలను ప్రతిష్ఠించారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీపై అవగాహన

ఎర్రుపాలెం, ఏప్రిల్24: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ స్లిప్పుల పంపిణీపై ఆర్డీవో గణేష్ బుధవారం బీఎల్‌వో లకు అవగాహన కల్పించారు. మండలంలోని 31 గ్రామాలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను బీఎల్‌వోలకు అందజేశారు. అనంతరం ఎర్రుపాలెం, రాజుపాలెం గ్రామాల్లో సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నే ఉషాశారద, ఎంపీడీవో బి.సురేందర్, ఆర్ఐలు రవికుమార్, రాజశేఖర్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రెడ్డి, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

వైరా,ఏప్రిల్24: ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి అయిన సత్యప్రసాద్ బుధవారం వైరా రెవెన్యూ కార్యాలయంలో వైరా నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల సెక్టార్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పథకానికి సంబంధించి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.

చేలో చెత్తకు నిప్పు.. ఎగిసిపడిన మంటలు

కొణిజర్ల,ఏప్రిల్24: కొందరు నిర్లక్ష్యానికి భారీనష్టం వాటిల్లేప్రమాదం కనిపిస్తుంది. చేలల్లో, రోడ్డుప్రక్కన చెత్తకు నిప్పంటించడం ద్వారా చెత్తకాలుకుంటూ రోడ్డుప్రక్కన ఉన్న మొక్కలు మొత్తం బూడిదవుతున్నాయి. బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ సమీపంలో రోడ్డుప్రక్కన, చేలల్లో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలుతూ ఆ మంటలు ఎటువైపు పోతున్నాయో అర్థంకానివిధంగా మంటలు ఎగిసిపడుతున్నాయి. రోడ్డుప్రక్కన పచ్చగా ఉన్న చెత్త, మొక్కలు బూడిదయ్యాయి. గ్రామ సమీపంలో గల ఓ పెట్రోల్‌బంక్ యాజమాని, అందులో పని చేసే వర్కర్‌లు ఆందోళనకు గురయ్యారు. మంటలను అదుపుచేసే ప్రయత్నం చేసి వారి వల్ల గాక ఫైర్‌ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు.



మంటలు ఆర్పుతున్న ఫైర్‌సిబ్బంది

జామాయిల్ తోట దగ్ధం

తల్లాడ, ఏప్రిల్ 24: విద్యుదాఘాతంతో జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన తల్లాడ మండలం బాలపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బండారు వెంకటకృష్ణ 15 ఎకరాల్లో జామాయిల్ తోట సాగు చేశాడు. కాగా బుధవారం తోట మీదుగా వెళ్తున్న త్రీపేస్ విద్యుత్ తీగలు ఒకదానికొక్కటి అంటుకొని నిప్పు రవ్వలు ఎండిపోయిన గడ్డిపై పడ్డాయి. దీంతో మంటలు వ్యాపిస్తూ జామాయిల్ తోటకు అంటుకొని దగ్ధమైంది. సుమారు రూ.10లక్షల మేరకు ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపారు.

కాలిపోయిన మొక్కజొన్న కంకులు

బోనకల్: అగ్నిప్రమాదంలో మొక్కజొన్న కంకులు దగ్ధమైన సంఘటన మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు అల్లిక లక్ష్మీనారాయణ పది ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేశాడు. ఇటీవల కంకులను ఏరించి రాసిగా పోశాడు. కాగా బుధవారం మొక్కజొన్న తోట పక్క రైతు తన పొలంలో చెత్తకు నిప్పంటించగా మంటలు గాలికి మొక్కజొన్న కంకులకు అంటుకొని కాలి బూడిదయ్యాయి. సుమారు పది బస్తాల దిగుబడి వచ్చే మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని పేర్కొన్నాడు.

పోలీస్ స్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు

సత్తుపల్లి, ఏప్రిల్24: పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చే వారికోసం నూతనంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సత్తుపల్లి పట్టణ సీఐ టీ.కిరణ్ బుధవారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మధులో చిల్డ్రన్స్ పార్కు ప్రారంభం



వైరా, ఏప్రిల్24: వైరాలోని మధు విద్యాలయంలో బుధవారం చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరించారు. వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాదరావు, కోశాధికారి మల్లెంపాటి నర్మద, ప్రిన్సిపాల్ రాంబాబు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణాచారి, రాజేంద్ర ప్రసాద్, సౌజన్య పాల్గొన్నారు.